RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY


విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్ 9666992524

Published at Karimnagar circulated in : Telangana | సంచిక : 2 | సంపుటి : 03 | శనివారం 29-11-2025 | పేజీలు -6 | వెల: రూ. 05.00



## డిసెంబర్ 4,5 తేదీల్లో ఇండియాకు పుతిన్

- ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు పుతిన్ ఇండియాకు
- డిసెంబర్ 4, 5 తేదీల్లో ఇండియాలో పుతిన్ పర్య

న్యూఢిల్లీ

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ 4, 5 తేదీల్లో ఇండియాలో పర్యటించనున్నారు. 23వ ఇండోరష్యా వార్షిక సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు పుతిన్ భారత్‌లో పర్యటించనున్నారు. రష్యా ఇంధనాన్ని దిగుమతి చేస్తున్న నేపథ్యంలో భారత్‌పై అమెరికా వాణిజ్య ఆంక్షలు విధిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంలో పుతిన్ రాక ప్రత్యేకత సంతరించుకోనున్నది. భారత్ పర్యటనలో మోదీ, పుతిన్ మధ్య చర్చలు జరగనున్నాయి. రాష్ట్రపతి భవన్ వద్ద రాష్ట్రపతి ముర్ము రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు స్వాగతం పలకనున్నారు. పుతిన్ రాకతో ద్వైపాక్షిక కార్యకలాపాలు మెరుగుపడుతాయన్నారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ఆగస్టులో జరిగిన సమావేశంలో పుతిన్ పర్యటన గురించి ప్రకటన చేశారు. సెప్టెంబర్‌లో చైనాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ భేటీలో మోదీ, పుతిన్ చర్చలు జరిపారు.

# ఎత్తుకు పైఎత్తు

## రసవత్తరంగా పంచాయతీ పోరు

- పార్టీలకు అతీతమైనా ..వారిదే హవా
- వేలంపాటల ద్వారా ఏకగ్రీవాలు
- బీసీల చుట్టూ రాజకీయపార్టీలు
- జనరల్ స్థానాల్లోనూ వారికే ప్రాధాన్యత
- అభ్యర్థుల ఖర్చుపై ఎస్ఈసీ నజర్
- గ్రామీణంలో సరికొత్త రాజకీయం

నామినేషన్లకు నేడే ఆఖరు

హైదరాబాద్ - నవంబర్ 28 అక్షర వేదం

గ్రామీణంలో పంచాయతీపోరు రసవత్తరంగా సాగుతోంది. పార్టీలకు అతీతంగా జరగాల్సిన ఈ ఎన్నికలను రాజకీయపార్టీలు పరోక్ష మద్దతుతో నడిపిస్తున్నాయి. స్థానికంగా ఎక్కడికక్కడ తమ బలాబలాల్ని రుజువుచేసుకొనేందుకు ప్రధాన రాజకీయపార్టీలన్నీ చివరి వరకు వ్యూహరచన చేస్తూనే ఉన్నాయి. సహజంగా పంచాయతీ ఎన్నికల్లో అధికారపార్టీ మద్దతు ఉన్న అభ్యర్థులే ఎక్కువగా విజయం సాధిస్తూ ఉంటారు. గడచిన పదేండ్లలో ఇదే జరిగింది. కానీ రాష్ట్రంలో మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో అన్ని పార్టీలు క్షేత్రస్థాయిలో తమ పట్టును నిలుపుకొనేందుకు శాయశక్తులా కృషి -మిగతా 2 లో







## జనవరి 1న సామూహికంగా లొంగిపోతాం

- ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలుస్తాం
- అంతవరకు కగార్‌ను ఆపేయండి
- మావోయిస్టు ఎంఎంసీ ప్రతినిధి అనంత్ విజ్ఞప్తి
- మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సీఎంలకు లేఖ

న్యూఢిల్లీ

వచ్చే ఏడాది జనవరి 1న ఆయుధాలను వీడి ప్రభుత్వం ఎదుట సామూహికంగా లొంగిపోతామనీ, అప్పటి వరకు ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని మావోయిస్టు పార్టీ మధ్యప్రదేశ్-మహారాష్ట్ర-ఛత్తీస్‌గఢ్ (ఎంఎంసీ) అధికార ప్రతినిధి అనంత్ ఆ మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అనంత్ లేఖను రాసినట్టు ఓ ప్రకటనను విడుదల చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, మరోవైపు ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు జనజీవన స్రవంతిలో కలవాలని తమ కమిటీ నిర్ణయం తీసుకున్నదని ఆయన తెలిపారు. ఒక్కొరొక్కరుగా కాక సామూహికంగా ప్రభుత్వం ఎదుట లొంగిపోవటం ఉచితంగా ఉంటుందని తాము భావిస్తున్నట్టు వివరించారు. ఇప్పటికే పార్టీ అగ్రనేతలు సోనూ దాదా, సతీశ్ దాదాలు ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారనీ, వారు తీసుకున్న నిర్ణయం మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో అనివార్యంగా కూడా మారిందని అనంత్ పేర్కొన్నారు. సాయుధ బలగాల ఆపరేషన్‌లతో అనేక మంది పార్టీ శ్రేణులను కోల్పోవడం జరిగిందనీ, మిగతావారి మనుగడ కూడా ఆందోళనకరంగా ఉన్నదని వివరించారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఎదుట లొంగిపోవటం ఒకటే మార్గమని భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇదివరకు తాను రాసిన లేఖకు స్పందించి ఛత్తీస్‌గఢ్ హోం శాఖ మంత్రి విజయ్ శర్మ 10-15 రోజుల పాటు లొంగిపోవడానికి వెసులుబాటు కల్పిస్తున్నట్టు ప్రకటించారనీ, కానీ అంత తక్కువ సమయం తమకు సరిపోదని అనంత్ వివరించారు. తమ శ్రేణులకు తాము తీసుకున్న తాజా నిర్ణయాన్ని తెలపడానికి సమయం -మిగతా 2 లో



## మూడు రోజులు చలి.. తర్వాత వానలు

- రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు
- దిత్వా తుఫాను ప్రభావంతోనే మార్పులు

హైదరాబాద్,

: నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాను నెమ్మదిగా కదులుతున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాను ఆదివారం పుదుచ్చేరి తీరానికి చేరుకునే అవకాశమున్నదని అధికారులు అంచనా వేశారు. తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత మళ్లీ పెరుగుతుందని చెప్పారు. ఈ నెల 30 వరకు ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో తీవ్రమైన చలి గాలులు వీచే అవకాశమున్నదని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తిరిగి 9 నుంచి 11 డిగ్రీ సెల్సియస్‌కు పడిపోయే అవకాశాలుంటాయని అంచనా వేశారుహైదరాబాద్‌లోనూ 3 రోజులపాటు రాత్రి ఉష్ణోగ్రతలు 11 నుంచి 14 డిగ్రీలుగా నమోదవుతాయని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు హెచ్చరించారు. తుఫాను కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశమున్నట్టు పేర్కొన్నారు. డిసెంబర్ 2 నుంచి 5 -మిగతా 2 లో

## సమాజసేవలో భాగంకండి

- విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి
- టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు
- టీపీసీసీ డాక్టర్స్ సెల్ జిల్లాల చైర్మెన్లకు నియామకపత్రాలు అందజేత

హైదరాబాద్ - నవంబర్ 28 అక్షర వేదం

వైద్యులుగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న డాక్టర్లు సమాజసేవలోనూ భాగం కావాలని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ డాక్టర్ సెల్ రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. రాష్ట్ర చైర్మెన్, ప్రధాన కార్యదర్శి, ఐదు జిల్లాల చైర్మెన్లు, ఇతర కీలక పదవులకు ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. -మిగతా 2 లో




## కాళేశ్వరం పూర్తికాకనే కామారెడ్డికి సాగునీటి కష్టాలు


- బీఆర్ఎస్ హయాంలోనే నిధులు కేటాయించలేదు
- సీఎంకు కొడంగల్‌పై ఉన్న ప్రేమ కామారెడ్డిపై లేదు
- తూతూ మంత్రంగానే వరద నష్టపరిహారం : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలుచేయాలని కామారెడ్డిలో రైల్‌రోకో

కామారెడ్డి- - నవంబర్ 28 అక్షర వేదం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీకి నిధులు కేటాయించలేకపోవడం వల్లనే పనులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని, దాంతో కామారెడ్డికి సాగునీరు అందడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి కొడంగల్‌పై ఉన్న ప్రేమ కామారెడ్డిపై లేదని ఆరోపించారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె -మిగతా 2 లో



## చట్టసభల ఐదేండ్ల పదవీ కాలాన్ని మార్చొచ్చు!



- రాజ్యాంగం జడ పదార్థం కాదు
- పార్లమెంట్‌కు దాన్ని సవరించే అధికారం ఉంది
- రాష్ట్రాల ఆమోదం అక్కర్లేదు
- జమిలి బిల్లులపై లా కమిషన్

న్యూఢిల్లీ,

రాజ్యాంగ సవరణ ద్వారా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల ఐదేండ్ల పదవీ కాలాన్ని మార్చే రాజ్యాంగపరమైన హక్కు పార్లమెంట్‌కు ఉందని జమిలి ఎన్నికల బిల్లులపై అధ్యయనం చేస్తున్న సంయుక్త పార్లమెంటరీ సంఘానికి(జేపీసీ) 23వ లా కమిషన్ స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని 83, 172 అధికరణలలో పొందుపరిచిన ఐదేళ్ల పదవీకాలం స్థిరమైనది కాదని, విస్తృత జాతీయ ప్రయోజనాల కోసం దాన్ని మార్చవచ్చని తన సుదీర్ఘ వివరణలో జేపీసీకి లా కమిషన్ తెలియచేసింది. మన రాజ్యాంగ వ్యవస్థలో సాధారణ చట్టం ద్వారా లోక్‌సభ లేదా రాష్ట్ర అసెంబ్లీల పదవీ కాలాన్ని తగ్గించడం సాధ్యం కాదని, దీనికి కారణం 83, 172 అధికరణాలలో పదవీ కాలాన్ని నిర్దిష్టంగా పొందుపరచడం జరిగిందని లా కమిషన్ పేర్కొంది. -మిగతా 2 లో

## పంచాయతీ ఎన్నికలపై స్టే విధించలేం

### నోటిఫికేషన్ తర్వాత ఎందుకు సవాల్ చేస్తున్నారు

- ఎన్నికల ప్రక్రియ మొదలయ్యాక జోక్యం చేసుకోలేం
- కౌంటర్ దాఖలు చేయాలని సర్కార్‌కు ఆదేశం
- తదుపరి విచారణ 8 వారాలకు వాయిదా

హైదరాబాద్ - నవంబర్ 28 అక్షర వేదం

సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కుల సంఘాలు వేర్వేరుగా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ మేరకు శుక్రవారం వారి పిటిషన్లపై చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు సర్కార్ విడుదల చేసిన జీవో నెం.46పై ఈ దశలో తాము స్టే ఇవ్వలేమని స్పష్టం చేశారు. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలనీ కోరుకుంటున్నారా? పిటీషనర్‌కు హైకోర్టు ప్రశ్న వేసింది. -మిగతా 2 లో



# ఎత్తుకు పైఎత్తు

మొదటి తరువాయి




చేస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు అసెంబ్లీ, ఎంపీ, ఎమ్మెల్సీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్. బీజేపీ పరస్పరం సహకరించుకున్నాయని అధికార కాంగ్రెస్‌పార్టీ ఆరోపణలు చేస్తూ వచ్చింది. కానీ ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్, బీజేపీలు వేర్వేరుగానే పోటీపడుతున్నాయి. తమ బలాబలాల్ని పెంచుకొనేందుకు తీవ్ర ప్రయత్నాలే చేస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఇప్పుడు గ్రామస్థాయిలో ఎన్నికయ్యే సర్పంచ్‌లే ప్రధాన పాత్ర పోషించాల్సి ఉంటుంది. అధికార కాంగ్రెస్‌పార్టీ మద్దతు కోసం క్షేత్రస్థాయిలో అభ్యర్థులు తమ స్థాయిల్లో అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకొనేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కొత్తగా డీసీసీలుగా ఎన్నికైన నాయకులకు ఈ పంచాయితీ ఎన్నికలు సవాలుగా నిలుస్తున్నాయి. వారితో పాటు స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సహా అందరూ తమకు అనుకూలురైన అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించుకోవాలని తాపత్రయపడుతున్నారు. సీపీఐ(ఎం) బలపరిచే అభ్యర్థులు ఒంటరిగా పోటీచేసి, సత్తా చాటేందుకు ఉత్సాహంగా ఉన్నారు. సీపీఐ బలపరిచే అభ్యర్థులు కూడా ఒంటరిగానే పోటీ చేస్తున్నారు. అయితే ఈ రెండుపార్టీలు బలపరిచే అభ్యర్థులు ఒకే గ్రామంలో పోటీచేయరాదని రాజకీయ నిర్ణయం తీసుకున్నారు. దీనితో వామపక్షపార్టీలు బలపరిచే అభ్యర్థుల విజయావకాశాలు మెరుగుపడుతున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు బీసీలకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నాయి. జనరల్ స్థానాల్లోనూ బీసీలను పెద్దసంఖ్యలో నిలపాలని భావిస్తున్నాయి. పార్టీలతో సంబంధం లేకున్నా, రాజకీయ పార్టీలే దగ్గరుండి ఈ ఎన్నికలను శాసిస్తుండటం గమనార్హం. అలాగే సాధ్యమైనన్ని గ్రామాలను ఏకగ్రీవాలు చేసేందుకు పార్టీలు శాయశక్తులా కృషి చేస్తున్నాయి. కొన్ని చోట్ల సర్పంచ్ పదవుల ఏకగ్రీవానికి వేలంపాటలు కూడా నిర్వహిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. బీఆర్ఎస్ హయాంలోనూ పంచాయతీల ఏకగ్రీవాలకు తొలి ప్రాధాన్యత ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే తరహాలో ఎత్తుగడలు వేస్తోంది. మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) గ్రామీణంలో పోటీని ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. నామినేషన్ల దాఖలుకు శనివారం ఆఖరు రోజు. ఈ నేపథ్యంలో నామినేషన్లు పెద్దసంఖ్యలో దాఖలవుతాయని ఎస్ఈసీ భావిస్తున్నది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు ఇచ్చే ఫ్రీ సింబల్స్‌ను శుక్రవారం ఎస్ఈసీ విడుదల చేసింది. పోటీలో ఉండే అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని కూడా ఖరారు చేసింది. ఈ ఎన్నికల్లో 'నోటా' కూడా ఉంటుందని ఎస్ఈసీ తెలిపింది. సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఎన్నికల కోలాహలంతో గ్రామీణంలో సరికొత్త రాజకీయ ఉత్సాహం కనిపిస్తోంది.

## జనవరి 1న సామూహికంగా లొంగిపోతాం

మొదటి తరువాయి



పడుతుందని ఆయన అన్నారు. ఈ మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులలో తాము లొంగిపోవడానికి ఎవరైతే అనుకూలమైన రీతిలో చర్యలు తీసుకుంటారో వారి సమక్షంలోనే సామూహికంగా లొంగిపోవాలని తాము భావిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. లొంగిపోయే ముందు కానీ, లొంగిపోయిన తర్వాత కానీ తమ వైపు నుంచి ప్రజల సంక్షేమానికి సంబంధించి కొన్ని డిమాండ్లను కూడా ప్రభుత్వం ముందు ఉంచుతామని అనంత్ వివరించారు. లొంగిపోవాలని తాము తీసుకున్న నిర్ణయాన్ని ఆలిండియా రేడియో ద్వారా సాయంత్రం ప్రసారం చేసే ప్రాంతీయ వార్తల కంటే ముందు తమ ప్రకటనను కూడా ప్రసారం చేయాలనీ, దాని ద్వారా తమ పార్టీ శ్రేణులు సమాచారం అందుకోవడానికి వెసులుబాటుగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# కాళేశ్వరం పూర్తికాకనే కామారెడ్డికి సాగునీటి కష్టాలు

మొదటి తరువాయి



మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే కామారెడ్డితో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు సైతం సాగునీరు అందుతుందని, కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళ్లేశ్వరం 22వ ప్యాకేజీకి రూ.1446 కోట్లు ప్రకటించి రూ.450 కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. దాంతో పనులు చేయలేక ఇప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టు అలాగే ఉందన్నారు. కామారెడ్డిలో వినాయక చవితి పండుగ రోజే వర్షాలు పడి అతలాకుతలమైతే ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తే వర్షాలు బందయిన తర్వాత వచ్చి పరామర్శించి తూతూ మంత్రంగా కుటుంబానికి రూ.11,000 నష్టపరిహారంలా ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. వర్షం వస్తే కామారెడ్డిలో ఇంత అపారనష్టం జరగడానికి కారణమేమిటని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో పెట్టిన హైడ్రా మాదిరే కామారెడ్డిలో పెడితే మరోసారి వర్షం పడినా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగదన్నారు. ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే ఉండి కేంద్రం నుంచి వరద బాధితులకు ఎలాంటి సహాయాన్ని అందించలేకపోయారన్నారు. ఇదే ప్రమాదం గుజరాత్‌లో జరిగితే లక్షల్లో నష్టపరిహారం ఇచ్చేవారని విమర్శించారు. కామారెడ్డి నాదని గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలుపై శ్రద్ధ పెట్టడం లేదని అన్నారు. ఎన్నోసార్లు ఢిల్లీకి వెళ్లి వచ్చిన సీఎం.. కేంద్ర ప్రభుత్వంతో ఒక్కసారి కూడా బీసీ డిక్లరేషన్‌పై మాట్లాడి వినతిపత్రం ఇచ్చిన దాఖలాల్లేవన్నారు. తాను ఇప్పటివరకు రాష్ట్రంలోని 11 జిల్లాల్లో పర్యటించానని.. ఆదిలాబాద్, జుక్కల్‌లో రోడ్లు రవాణాకు అనుకూలంగా లేవని అన్నారు. వాటిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాయకులపై లేదా అని ప్రశ్నించారు. జుక్కల్ నియోజకవర్గంలో పత్తి పండించే రైతులు కోరిక మేరకు స్థానిక ఎమ్మెల్యే స్పందించి జిన్నింగ్ మిల్లు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.2

# సమాజ సేవలో భాగంకండి

మొదటి తరువాయి



మిగిలిన రాష్ట్ర, జిల్లా కమిటీల్లో మిగిలిన నియామకాలను త్వరలో ప్రకటించనున్నట్టు తెలిపారు. విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే నాణ్యత పెరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్‌లోకి పెద్ద సంఖ్యలో డాక్టర్లు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వైద్యరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. మెరుగైన ప్రజారోగ్యం కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు ఆయన తెలిపారు. వైద్యుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్టు చెప్పారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించడానికి వైద్యులు సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. టీపీసీసీ మెడికల్ అండ్ హెల్త్ విభాగం రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ కమిటీల నియామకం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసే దిశలో ఒక మంచి నిర్ణయమని తెలిపారు. వైద్యరంగంలో నిర్మాణాత్మక ఆలోచనలతో పని చేయడానికి అవకాశమిచ్చినందుకు మహేశ్ కుమార్ గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సలహాలు, సూచనలతో వైద్యరంగంలోని అన్ని విభాగాల సిబ్బంది సంక్షేమం కోసం త్వరలోనే ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. తనను ప్రోత్సహిస్తున్న వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలపై స్టే విధించలేం

మొదటి తరువాయి

నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదని ఎలక్షన్ కమిషన్ తరపు అడ్వకేట్ తన వాదనలు వినిపించారు. 42 శాతం రిజర్వేషన్ జీవో విచారణ సమయంలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని మేమే చెప్పాం కదా? అంటూ హైకోర్టు వ్యాఖ్యానించింది. గతంలో 2009లో ఇదే తరహా పరిస్థితి వచ్చినప్పుడు జీహెచ్ఎంసీ ఎన్నికలను రద్దు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది గుర్తు చేశారు. ఈ దశలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చి చెప్పింది."మేమే ఎన్నికలు నిర్వహించమని ఆదేశించి.. మేమే స్టే ఎలా ఇస్తాం' అంటూ ప్రశ్నించింది. డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్‌ను బహిర్గతం చేసి కాపీ ఇవ్వాలంటూ పిటిషనర్ తరపు న్యాయవాది కోరగా.. ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు తెలిపింది. సబ్ క్యాటగిరి రిజర్వేషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. 6 వారాలోపు కౌంటర్ దాఖలు చేయాలన్న కోర్టు.. తదుపరి విచారణ 8 వారాలకు వాయిదా వేసింది.

**సొంత మొబైల్స్‌తో పోలీసుల చలాన్లు : హౌంశాఖకు హైకోర్టు నోటీసులు**

హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసుల చలాన్ల పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ట్రాఫిక్ పోలీసులు చలాన్లు వేసిన విధానంపై హైకోర్టు సీరియస్ అయింది. మొబైల్ ఫోన్లతో ఫొటోలు తీసి చలాన్ వేస్తున్నారని పిటిషనర్ రాఘవేంద్ర చారి పేర్కొన్నారు. పోలీసులు సొంత మొబైల్ ఫోన్ల ద్వారా తనకు మూడు చలాన్లు వేసినట్టు కోర్టుకు తెలిపారు. దీంతో రాష్ట్ర హౌంశాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ట్రాఫిక్ చలాన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానంపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ-చలానా వ్యవస్థలో ట్రాఫిక్ ఉల్లంఘనలను పేర్కొంటూ చలానా జారీ అయ్యే వ్యవస్థను అభివద్ధి చేయాల్సి ఉందనీ, ఆ మేరకు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను డిసెంబరు 9వ తేదీకి వాయిదా వేసింది.

## మూడు రోజులు చలి.. తర్వాత వానలు

మొదటి తరువాయి

వరకు రాష్ట్రంలోని దక్షిణ, తూర్పు జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని అధికారులు చెప్పారు. ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, నల్లగొండ, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశమున్నదని తెలిపారు. చలి, వర్షాల నేపథ్యంలో ప్రజలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

# చట్టసభల ఐదేండ్ల పదవీ కాలాన్ని మార్చొచ్చు!

మొదటి తరువాయి

అయితే ప్రజా సంక్షేమ విస్తృత ప్రయోజనాలను నెరవేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా దీన్ని మార్చవచ్చని కమిషన్ తెలిపింది. బిల్లులో కూడా ఇదే ప్రతిపాదన ఉందని కమిషన్ పేర్కొంది.

**రాజ్యాంగంలో ఆ సౌలభ్యం ఉంది**

చట్ట సభల నిర్వహణలో సౌలభ్యం కోసం రాజ్యాంగం ఆ అవకాశాన్ని కల్పించిందని, కాలపరిమితికి ముందుగానే రద్దు చేయడం, అత్యవసర పరిస్థితులలో కాలపరిమితిని పొడిగించడానికి రాజ్యాంగం అవకాశం కల్పిస్తున్నట్లు లా కమిషన్ వివరించింది. ఐదేళ్ల పదవీకాలాన్ని మార్చడానికి వీల్లేదన్న భావన సరికాదని పేర్కొంది. జమిలి ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదన వెనుక ఉద్దేశాలలో తక్కువ వ్యయంతో విస్తృత జాతీయ ప్రయోజనాలను సాధించడం ఒకటని లా కమిషన్ వివరించింది. ఒక దేశం, ఒక ఎన్నిక ప్రతిపాదన ప్రజాస్వామిక ప్రక్రియను బలహీనపరుస్తుందన్న వాదన సరైంది కాదని పేర్కొంది. ప్రతిపాదిత బిల్లు వల్ల ప్రజాస్వామ్యం బలపడుతుందని, తరచూ జరిగే ఎన్నికల భారాన్ని తగ్గించడంతోపాటు పరిపాలనపై ప్రభుత్వాలు మరింత దృష్టి పెట్టేందుకు అవకాశం కల్పిస్తుందని కమిషన్ వాదించింది. ఎన్నికలను సమన్వయపరచాలన్న ప్రతిపాదనతో ఓటర్ల ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ జరుగుతుందని స్పష్టం చేసింది. ప్రతిపాదిత బిల్లు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘించబోదని కూడా తెలిపింది.

**రాష్ట్రాల ఆమోదం అక్కర్లేదు**

రాజ్యాంగ సవరణకు రాష్ట్రాల ఆమోదం అవసరం లేదని న్యాయ కమిషన్ తెలిపింది. రాజ్యాంగానికి చేయవలసిన సవరణలు సగం రాష్ట్రాల నుంచి ఆమోదం అవసరమన్న క్యాటగిరీల పరిధిలోకి రావని లా కమిషన్ స్పష్టం చేసింది. ప్రతిపాదిత సవరణ ఆర్టికల్ 368(2) నిబంధనల పరిధిలోకి వస్తుందని, దీనికి రాష్ట్రాల ఆమోదం అవసరం లేదని కమిషన్ తెలిపింది. జమిలి ఎన్నికల కారణంగా భారత ఎన్నికల కమిషన్(ఈసీఐ)కు మరిన్ని అధికారాలు ఇవ్వాల్సి వస్తుందన్న ఆందోళనలను కూడా లా కమిషన్ తోసిపుచ్చింది. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం ఈసీఐకి ప్రతిపాదిత సవరణల్లో ఇవ్వ తలపెట్టిన అధికారాలు దాని అధికారాల విస్తరణగా పరిగణించాలంది.అయితే ప్రజా సంక్షేమ విస్తృత ప్రయోజనాలను నెరవేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా దీన్ని మార్చవచ్చని కమిషన్ తెలిపింది. బిల్లులో కూడా ఇదే ప్రతిపాదన ఉందని కమిషన్ పేర్కొంది.

# బోడుప్పల్‌లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**-అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం..**
**-నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**
**-పాల్గొన్న మాజీ మేయర్,మాజీ కార్పొరేటర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు...**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: బోడుప్పల్,నవంబర్ 28,**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం అవరణంలో శుక్రవారం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శ్యాం సుందర్ రావు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు హాజరై లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేరుతుందని,సన్న బియ్యం పంపిణి, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల విద్యుత్తు వంటి అభివృద్ధి పనులు చెప్పట్టిందని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేసిందని తెలిపారు.రాష్ట్రంలో పేద ప్రజల గృహావసరాల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం ఎంతోమందికి ఊరటనిస్తుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన మున్సిపల్ అధికారులకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ,మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పోరేటర్లు బోమ్మక్ కళ్యాణ్ కుమార్,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,భూక్య సుమన్ నాయక్,సీసా వెంకటేష్ గౌడ్, ఇందిరమ్మ కమిటి సభ్యులు మరాటి మల్లేష్,ఎ.రాములు,దయ్యాల అలివేలు, ఉప్పుగళ్ళ ప్రశాంత్,రాహూల్,వార్డు అధికారులు, లబ్దిదారులు పాల్గోన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**-మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రష్ యాదవ్**
**-కష్టకాలంలో కలిసొచ్చిన చేయూత షఫీకి సింఎంఆర్ఎఫ్ ద్వారా రూ2.40 లక్షల సాయం.**
**-ప్రజల పట్ల బాధ్యత మరోసారి చాటుకున్న వజ్రెష్ యాదవ్**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: బోడుప్పల్, నవంబర్ 28,**
బోడుప్పల్ అశోక్ నగర్‌కు చెందిన మొహమ్మద్ షఫీ కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ, ఇటీవల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గురించి తెలుసుకున్న మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ వెంటనే స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 2,40,000 మంజూరు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. అవసరమైన పత్రాల సమీకరణ నుంచి, ఫైల్ ప్రాసెసింగ్ వరకూ మొత్తం ప్రక్రియను వ్యక్తిగతంగా పర్యవేక్షించి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కును షఫీ తండ్రి మొహమ్మద్ మొయినుద్దీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ...
కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి, ఏ పార్టీ, ఏ మతం, ఏ వర్గం అనే తేడా లేకుండా సహాయం అందేలా పనిచేయడం తమ బాధ్యత అని తెలిపారు.షఫీ కుటుంబ సభ్యులు వజ్రెష్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం తమకు పెద్ద సహాయకరంగా ఉందని, త్వరలో షఫీ పూర్తిగా కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ మెంబెర్ ముజీబ్, మజార్, యాకూబ్, ఖాదర్,ఉస్మాన్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పులే వర్ధంతి

**-అణగారిన వర్గాల "అక్షరాస్యత" "సమానత్వం" కోసం జీవితాంతం పోరాడిన మహావీరుడు జ్యోతి బాపూలే.**
**-ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎం జె ఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టు పెల్లి లక్ష్మణ్.**



**అక్షర వేదం/కోరుట్ల నవంబర్ 28:**
జ్యోతిబాపూలే సమాజంలో అణ గారిన వర్గాల కోసం "అక్షరాస్యత" "సమానత్వం" "మహిళ సాధికార త" కోసం జీవితాంతం పోరాడిన మహా వీరుని పోరాటపటిమా స్ఫూ ర్తిదాయకమని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్పీ, ఎం. జె. ఎఫ్, రాష్ట్ర ఉపా ధ్యక్షులు చెట్టుపల్లి లక్ష్మణ్ అన్నా రు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించా రు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లా డుతూదేశ సామాజిక చరిత్రలో చి రస్థాయిగా నిలిచే మహనీయుల్లో ఒకరు "మహాత్మా జ్యోతిబాపూలే" సమాజంలో అణగారిన వర్గాల "అ క్షరాస్యత", "సమానత్వం," "మహి ళా సాధికారత" కోసం జీవితాంతం పోరాడిన మహావీరుని ,పోరాట ప టిమ స్ఫూర్తిదాయకం,అని తెలియ జేశారు. "పూలే" జీవిత లక్ష్యం స మాజంలో ఉన్న "అసమానతలు," "అన్యాయాలు, "కులవివక్షను" ని ర్మూలించే "దిశ" గా ప్రజల్లో చైత న్యం తీసుకు రావడం. "విద్య" లే కుండా విముక్తి లేదు" అనే ఆయన సందేశం నేటికీ సమాజానికి మార్గ దర్శకం అని లక్ష్మణ్ అన్నారు."బాలికల" విద్య కోసం స్థాపించిన తొలి "మహిళా పాఠశాల" భారతీ య విద్యా చరిత్రలో విప్లవాత్మక మని అన్నారు. బలహీన వర్గాల కోసం పోరాడిన ఒక మహనీయు డు ప్రతి ఒక్కరం "పూలే" ఆలోచన లను ఆచరణగా తీసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా వెళ్లాల ని చెట్టుపెల్లి లక్ష్మణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మ రియు వికలాంగులు, అనుబంధ సంఘ నాయకులు వొడ్నాల శ్రీనివా సరావు,చెట్టుపెల్లి ఓం ప్రకాష్, చి ట్యాల లచ్చయ్య, మంగ సాయి ని ఖిల్,గట్ల సాయిప్రసాద్, వంక గంగా ధర్ బండారి శీను, చెట్టుపెల్లి య శ్వంత్, ప్రత మహేష్ మహేష్, చి ట్యాల వర్షిత్, బెక్కం వర్షిత్, తెడ్డు సన్నీ తదితరులు పాల్గొన్నారు..

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతి రావు పూలే

**-బోడుప్పల్ లో ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి వేడుకలు**
**-ముఖ్య అతిథిగా డాక్టర్ రాపోలు రాములు**




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: బోడుప్పల్,నవంబర్ 28,**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజలకు విద్యను అందించి సమాజ చైతన్యానికి కృషి చేసిన మహోన్నత నేత మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీ సంక్షేమ సంఘాల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రాపోలు రాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన. మాట్లాడుతూ.జ్యోతిరావు పూలే సమాజానికి ఎనలేని సేవలు అందించి సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే దంపతులు ఆనాటి కుల వివక్షత ఎదుర్కొంటున్నటువంటి సమాజానికి చదువు చెప్పి, ప్రజా సంక్షేమం కోసం,ఎనలేని కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అబ్రహం లింకన్,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,గడ్డం యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లారం మహేష్, కోశాధికారి బజ్జూరి శ్రీనివాస్ గుప్తా, అడ్వైజర్స్ రాంచందర్, లక్ష్మణ్, రామ్ బాబు, మధుసూదన్ ,కొండ ఐలయ్య,కార్యవర్గ సభ్యులు కటకం రాజేష్, ప్రవీణ్, యాకయ్య , ఎర్ర యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల హాస్టల్ సందర్శన

**-తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబెర్ గోగుల సరిత...**
**-పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి**




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: పిర్జాదిగూడ,నవంబర్ 28,**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల హాస్టల్‌ను గురువారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి కమిషన్ సభ్యులు గోగుల సరిత,కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,బండారి రవీందర్ కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థినులతో మాట్లాడుతూ,వసతి సౌకర్యాలు,భోజన నాణ్యత,భద్రతా ,మౌలిక సదుపాయాల లభ్యత వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ మజర్, నాగరాజు, మహిళా నాయకులు శ్రీలత భద్రు నాయక్, వెంకటేష్ యాదవ్,సుమిత్ రెడ్డి, సుధాకర్, సందీప్ నేత, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలు ప్రజాస్వామ్యానికి పునాదులు


**స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్**



**అక్షర వేదం /వనపర్తి :**
వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ఓటు హక్కు ఉన్న ప్రతి సామాన్యుడికి చేరాలి. అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు ఉండాలి. స్వతంత్ర అభ్యర్థులు చిన్న పార్టీ ల అభ్యర్థి లకు కూడా అవగాన కార్యక్రమాలు చేపట్టాలని ప్రచార నిమిత్తం పూర్తి సమాచారము ఇవ్వాలని కోరారు. ప్రచార ఖర్చుల పరిమితులు, నియమావళి ప్రతి అభ్యర్థి కి స్పష్టంగా తెలియ జేయాలి.ప్రజలు స్వేచ్ఛ గా ఓటు వేసే వాతావరణం కల్పించాలని గ్రామాలలో ప్రత్యేక దృష్టి కేటాయించాలని కోరారు.గ్రామం మారాలంటే ప్రజల సమస్య లను వినే నాయకులు రావాలి.గ్రామ పంచాయతీ ఎన్నికలు రాజకీయాల కోసం కాదు. గ్రామ అభివృద్ధి కోసమని గ్రామాలు బలపడితేనే రాష్ట్రాలు బలపడతాయని తెలిపారు.

# అయ్యప్ప స్వామి రక్తదానం

**అయ్యప్ప మాలలో ఉండి అత్యవ సర సమయంలో రక్తదానం చేసిన కటుకం గగన్ వంశీ స్వామి.**





**అక్షర వేదం/ కోరుట్ల నవంబర్ 28:**
కోరుట్ల పట్టణంలోని శివసాయి హా స్పిటల్ లో చికిత్స పొందుతున్న పుల్లయ్య (వెల్లుల్ల గ్రామం)అను వ్యక్తికి అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం అని పే షెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కో సం వెతుకుతూ రక్తదాతల అను సంధాన కర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ స్వామి ని సంప్రదించగా కోరుట్ల పట్టణానికి చెందిన సామా జిక సేవకుడు, శాశ్వత రక్తదాత క టుకం గగన్ వంశీ స్వామి కి సమా చారం తెలుపగ వంశీ అయ్యప్ప మాలలో ఉండి కూడా బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అ త్యవసర సమయంలో రక్తదానం చేసిన వంశీ స్వామి ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ స్వామి, యు వజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినం దించారు.

## నర్సరి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై జి.యం కు వినతి పత్రం



**అక్షర వేదం: నవంబర్ 28,రామగిరి**
నర్సరి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఐ ఎన్ టి యు సి కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ అధ్యక్షులు ఉడుత శంకర్, జనరల్ సెక్రటరీ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్జీ త్రీ ఎస్ ఓ టు జి.యం రామ్ మోహన్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అన్ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని సర్క్యులర్ ఇవ్వడం జరిగింది. జీతాలు రెండు నెలలకు ఒక్కసారి ఇస్తున్నారు అని సర్క్యులర్ ప్రకారం 7వ తేదీ లోగా జీతం చెల్లించాలి,మరియు సీఎం పిఎఫ్ కటింగ్ చేయాలి,ఇతర సౌకర్యాలు కల్పించాలని,నర్సరీ వెండర్లు ఎమున్నా ఇవ్వాలని,ఐ ఎన్ టి యు సి కాంట్రాక్టు లేబర్ యూనియన్ తరపున కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన

**- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**అక్షర వేదం/ వనపర్తి:**
హైదరాబాద్ కాటదన్ కు చెందిన మహేష్, యూసఫ్ గూడకు చెందిన శశిధర్ రెడ్డి, బోరబండ కు చెందిన మహమ్మద్ మెహెర్నిస్సా అనారోగ్య కారణంగా ఆసుపత్రి కి అయిన ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేసుకోగా మహేష్ కు 60,000/- రూపాయల చెక్కును, శశిధర్ రెడ్డి కి 36,000/- రూపాయల చెక్కును,మహమ్మద్ మెహెర్నిస్సా కు 64,000/- రూపాయల చెక్కును మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అందజేయడం జరిగింది.ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది పేద ప్రజలకు అండగా నిలుస్తుంది అని తెలియచేశారు.
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి కి, చిన్నారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు




**అక్షర వేదం: నవంబర్ 28,రామగిరి**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వారి వర్ధంతిని పురస్కరించుకొని ప్రత్యేక స్మారక వేడుకలు ఘనంగా నిర్వహించారు.
సెంటినరీ కాలనీ ప్రధాన చౌరస్తాలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ,మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం సేవ చేసిన మహనీయుడు.ఆయన సూత్రాలు,భావాలు నేటికీ సమాజానికి మార్గదర్శకం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ,డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, ఎల్ సి ఐ ఎఫ్ కో ఆర్డినేటర్ మోలుమూరి శ్రీనివాస్, అసం తిరుపతి,ఓద్నాల రాధాకృష్ణ,రామిళ్ల క్రిష్ణ, క్లబ్ సభ్యులు,స్థానిక ప్రముఖులు,యువత,సమాజ సేవకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య రక్షణపై వైద్యుల సూచనలు పాటించాలి..

**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్28**
గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్లబ్ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ మెడి కవర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐజెయు అనుబంధ టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు ఎం వంశీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులతో కలిసి వంశీ, పూదరి కుమార్ మాట్లాడుతూ... ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆధునిక సమాజంలో అనేక రకాల వ్యాధులు మానవ జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని అన్నారు. ప్రధానంగా గుండె సంబంధిత వ్యాధులతో అకాల మరణం పొందుతున్న వారి సంఖ్య అధికమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక ఒత్తిళ్ల మధ్య




వృత్తిని కొనసాగించే జర్నలిస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. క్లబ్ విజ్ఞప్తి మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం, శిబిరానికి హాజరైన సుమారు 150 మంది జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు టెస్ట్ రిపోర్టులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి గడ్డం శ్యాం కుమార్, సీనియర్ జర్నలిస్టులు అల్లంకి లచ్చయ్య, కోల లక్ష్మణ్, దయానంద్ గాంధీ, చంద్రశేఖర్, పాలకుర్తి విజయ్ కుమార్, మ్యాజిక్ రాజా, కెవెస్ వాసు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బైరం సతీష్, మామిడి సత్యనారాయణ, రాజ్ కుమార్, జియో శ్రీనివాస్, సురభి శ్రీధర్, దబ్బెట శంకర్, ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దళిత బహుజనులకు స్ఫూర్తి: పూలే

**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్28**
దళిత బహుజన అణగారిన వర్గాల స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని పలువురు దళిత సంఘాల నాయకులు జ్యోతిరావు పూలే త్యాగాలను కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు దళిత బహుజనులు అణగారిన వర్గాలు కృషి చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు పులిమోహన్ పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే 137 వ వర్ధంతిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ



అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని పట్టణంలోని పూలే విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని రాసిన బాబాసాహెబ్ అంబేద్కర్ కు గురువైన మహాత్మ జ్యోతిరావు పూలే దళిత అణగారిన బహుజన వర్గాలకు చదువుతోపాటు సామాజిక సాంస్కృతిక మార్పు కోసం కృషి చేశారని అన్నారు. మాత్మ జ్యోతిరావు పూలే ఆశలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు గొర్రె నర్సింగరావు, యాసర్ల చిరంజీవి, పెరుక రవి, ఎం ఏ కరీం, శనిగరం చంద్రశేఖర్, జిలకర రామస్వామి, బొంకూరి పవన్, మురళి మంతెన, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బీసీ బిడ్డ పూలే చరిత్రను అర్థం చేసుకోవాలి

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**అక్షర వేదం/మంథని,నవంబర్28:**
మహాత్మా జ్యోతిరావు పూలే చరిత్రను ప్రతి బీసీ బిడ్డ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్బంగా మంథనిలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేండ్లైనా అత్యధిక శాతం బీసీలకు పూలే అంటే తెలియకపోవడం బాధాకరమని అన్నారు.ఎస్సీ సామాజికవర్గానికి అంబేద్కర్ అర్థం అయిండు కానీ,బీసీ వర్గాలకు పూలే అర్థం కాలేదన్నారు.నాటి నుంచి నేటి వరకు మహనీయులను వాడుకుని అధికారంలోకి వస్తున్న కాంగ్రెస్ పాలకులు అటు తర్వాత వారిని విస్మరిస్తున్నారని వివరించారు. ఇప్పటికి బీసీలకు 42శాతం రిజర్వేషన్ అని చెప్పి కేవలం 17శాతం మాత్రమే అమలు చేశారని,ఇదే కాంగ్రెస్ నైజం అని గమనించాలని,ఇదే విషయాన్ని ఆనాడు పూలే



చెప్పారన్నారు.రాముడు కృష్ణుడి చరిత్ర తాల పత్ర గ్రంథాల్లో రాసి ఉందని పురోహితులు చెప్తే మనకు తెలుస్తుందని,కానీ ఆనాడు పరిపాలించిన బ్రిటిష్ పరిపాలన అనంతరం వచ్చిన రాజ్యాంగంలో పూలే చరిత్ర ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అప్పటి చరిత్రనే పూలే చరిత్ర ఉందని కానీ ఇప్పటి వరకు మనం అర్థం చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తరుణంలో యూట్యూబ్ ఓపెన్ చేస్తే అన్ని విషయాలను తెలుసుకోవచ్చని ఆయన వివరించారు.తన పుట్టుక గురించి ఎవరికి తెలియకపోయినా తన చావు మాత్రం గొప్పగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం అనుసరించే అన్ని అమలు చేయాలన్నదే తన పోరాటం అని ఆయన తెలిపారు.తాను ఎమ్మెల్యే కాక ముందు నుంచే మహనీయుల చరిత్రను చాటి చెప్తున్నామని, 2016లో ఇక్కడ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పదేండ్లకే రిజర్వేషన్‌లు ఉండాలని రాజ్యాంగంలో పొందుపరిస్తే ఇరువై ఎండ్లు పెంచుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఒకరు ఎదిగితే మరో పదిమందిని పైకి తీసుకురావాలని చూడాలే తప్ప,కేవలం మనమే ఎదగాలని చూడద్దని ఆయన సూచించారు.ఒక కవి,ఒక సైంటిస్టు,ఒక డాక్టర్, ఫిలాసఫర్ కలిస్తె జ్యోతిరావుపూలే అని అంత గొప్ప మహనీయుడని ఆయన అభివర్ణించారు.ఆనాడే వ్యవసాయం, చదువు మట్టి గురించి గొప్పగా ఆలోచన చేశారన్నారు. ఆనాడు బ్రాహ్మణులు నడిపిన పత్రికల్లో సైతం పూలే ఆలోచనలను రాశారని,అంత గొప్ప మహనీయుడి గురించి మనం అర్థం చేసుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు..

# మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పూలే వర్ధంతి కార్యక్రమం

**అక్షరవేదం/మంథని,నవంబర్28:**
అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ నాయకులు అన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు.ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి అన్ని మతాలు,కులాల ప్రజలను చేర్చుకొని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని అన్నారు. జ్యోతిరావు పూలే,సావిత్రి భాయి పూలే



భారతదేశంలో బాలికల కోసం పూణేలో 1848లో ఒక పాఠశాలను ప్రారంభించారన్నారు.అంతే కాకుండా విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా పూలే అని అన్నారు. జ్యోతిరావు పూలేకు చిన్నప్పటి నుంచి శివాజి అంటే అభిమానం ఎక్కువని శివాజి,జార్జ్ వాషింగ్టన్ జీవిత చరిత్రలు ప్రభావితం చేయడం వల్ల దేశభక్తి,నాయకత్వ గుణాలు అలవాటయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు మంథని సత్యనారాయణ,పేరవేన లింగయ్య,ఆరెల్లి కిరణ్ గౌడ్,దొరగోర్ల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్,కొత్త శ్రీనివాస్, మంథని శ్రీనివాస్,బాలాజీ, గణేష్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న ను పరామర్శించిన

ఇఅక్షర వేదం /మరిపెడ:-నవంబర్ 29.



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న,కు గాల్ బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగింది అని తెలుసుకొని అనంతరం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డు సీతారాంపురం కాలనీలో ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మరిపెడ మండల ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న, ను పరామర్శించిన, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి,ఈ సందర్భంగా మాట్లాడుతూ, మీడియా అనేది ప్రజలకి, ప్రభుత్వానికి మధ్య వారధి. జర్నలిస్టుల ఆరోగ్యం, భద్రత కూడా సమాజానికి చాలా ముఖ్యం. ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, విశ్రాంతి తీసుకోవాలని,చింత వెంకన్న, త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా. కోరుకుంటున్నాను.బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి,తగు సూచనలు తెలిపారు, వారి వెంట,మరిపెడ మున్సిపల్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ ,రేఖ లలిత వెంకటేశ్వర్లు, నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్, మాచర్ల ప్రవంతి (లేటు) భద్రయ్య, కొచ్చర్ల కరీం ,జినక శ్రీరాములు, అనిల్,చింత వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 30న హాలో బీసీ... చలో ఇందిరా పార్క్...

-తెలంగాణ బీసీ జేఏసీ స్టేట్ కన్వీనర్ జోరీగల శ్రీనివాస్




హైదరాబాద్, నవంబర్ 28 (అక్షర వేదం) :



42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 30న ఇందిరా పార్కు వద్ద జరిగే యుద్ధ భేరి సభకు బిసి కులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలంగాణ బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ స్టేట్ కన్వీనర్ జోరీగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం జాయింట్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో వివిధ కుల సంఘాల అధ్యక్షులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో యుద్ధ భేరి సభకు జన సమీకరణ గురించి ఏర్పాట్ల గురించి చర్చించారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

-మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి

అక్షర వేదం/మరిపెడ:-నవంబర్ 29.



బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి అన్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డుకు చెందిన గ్రామీణ వైద్యుడు గంగుల శ్రీహరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ బాధితున్ని పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య స్థితిపై ఆరా తీశారు. వైద్యుల సలహాలు పాటిస్తూ ఆరోగ్యం కుదుటపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. గ్రామీణ వైద్యుడు శ్రీహరి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కృషి చేశారని, అలసట లేకుండా తిరిగి అనారోగ్యం పాలయ్యాడన్నారు. ప్రభుత్వం గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని కోరారు. ఈ పరామర్శలో మరిపెడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రేఖ, స్థానికులు లలిత, వెంకటేశ్వర్లు , మాచర్ల భద్రయ్య, కొచ్చర్ల కరీం, జినక శ్రీరాములు, గంగుల శ్రీహరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మంథని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగే చెకుముకి పోటీలకు ఎంపిక




అక్షర వేదం/మంథని, నవంబర్28:

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన చెకుముఖి టాలెంట్ పోటీల్లో ప్రతిభ చాటి,రాష్ట్ర స్థాయి చెకుముఖి టాలెంట్ పరీక్షకు ఎంపికైనట్లు శుక్రవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సురేష్ కుమార్ పేర్కొన్నారు.టెన్త్ విద్యార్థి సాయి,9వ తరగతి విద్యార్థి చరణ్,8వ తరగతి అభిరామ్ ప్రథమ స్థానంలో నిలిచినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మన పాఠశాలను ఉన్నత స్థితికి తీసుకొచ్చే కృషి చేయాలని వారు విద్యార్థులను ఆకాంక్షించారు..

# మెడికల్ & హెల్త్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జుకూరి చైతన్య రాజు వర్మ నియామకం

హైదరాబాద్, నవంబర్ 28 అక్షర వేదం



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్స్ సెల్ ం మెడికల్ &హెల్త్ విభాగంలో కీలక నియామకం జరిగింది. గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డా. ఎం. రాజీవ్ (ఎం.బి.బి.ఎస్, ఎం.డి), టి.పి.సి.సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ చేతుల మీదుగా జుకూరి చైతన్య రాజు వర్మని మెడికల్ & హెల్త్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఆర్గనైజింగ్ ఇంచార్జ్‌గా నియమించారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని ప్రకటించారు.ఈ సందర్భంగా డా. రాజీవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో చైతన్య రాజు వర్మ అనుభవం, సేవాభావం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణ, ఆరోగ్య అవగాహన పెంపు కోసం ఆయన చురుకైన పాత్ర వహిస్తారని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జుకూరి చైతన్య రాజు వర్మ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఏ.ఐ.సి.సి ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ కి, టి.పి.సి.సి.అధ్యక్షులు బి.మహేశ్ కుమార్ గౌడ్ కి, తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యకి, డాక్టర్స్ సెల్ రాష్ట్ర చైర్మన్ డా. రాజీవ్ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం, ముఖ్యంగా మెడికల్ & హెల్త్ విభాగాన్ని సుశక్తిపరచడానికి అంకిత భావంతో పనిచేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆరోగ్య అవగాహన పెంపు తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. వైద్య శిబిరాలు, ప్రజా ఆరోగ్య కార్యక్రమాల ద్వారా సమాజ సేవ కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

# మంథని ప్రాథమిక పాఠశాలకు బాలికల సౌకర్యార్థం ఫిల్టర్ బహుకరణ



అక్షర వేదం/మంథని,నవంబర్28:

మంథని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 52 మంది బాలికలు పేద విద్యార్థులు చదువుకుంటున్నారు.ఆ విద్యార్థులకు తమ వంతు చేయూత అందించడానికి మింట్ 72 బ్యాచ్ విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీటి కోసం బ్లూ స్టార్ వాటర్ ఫిల్టర్,పాకెట్ డిక్షనరీలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత,ఉపాధ్యాయులు ఇందిరా,స్వామి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మింటు 72 బ్యాచ్ కు చెందిన మారుపాక సత్యనారాయణ,చిల్లప్ప నారాయణ,వరాల అరవిందు, రాంపల్లి మారుతి తదితరులు పాల్గొన్నారు..

# మహబూబ్ నగర్ నగరం జిల్లా జనరల్ ఆసుపత్రి

- నవజాత శిశువుల ఆరోగ్యానికి యెన్నం అన్న హెల్త్ కిట్ పంపిణీ

మిడ్జిల్, నవంబర్ 28, అక్షర వేదం



మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణకు దోహదపడే హెల్త్ కిట్‌లను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శిశువుల తల్లులకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రి లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన తల్లులకు ఆర్థిక భారం లేకుండా శిశువుల ప్రాథమిక అవసరాలను తీర్చుకునేందుకు ఈ యెన్నం అన్న హెల్త్ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన ప్రతి నవజాత శిశువుకు ఇవి తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరగే తల్లులకు ఈ యెన్నం అన్న హెల్త్ కిట్లు అందించడం ద్వారా తల్లి-బిడ్డ ఆరోగ్య భద్రత మరింత పటిష్టమవుతుందని, ఆరోగ్య సూచనలతో పాటు పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు, ఆసుపత్రి లో అవసరమైన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశా కార్యకర్తలతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ,అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, ఆర్ ఎం ఓ దుర్గ, ఎవో ప్రేరణ , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నర్సింగ్ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని మండలంలో స్థానిక సంస్థల నామినేషన్ల పర్వం

అక్షర వేదం/మంథని,నవంబర్28:



మంథని మండలంలోని ముప్పై ఐదు గ్రామ పంచాయతీలలో రెండో రోజు శుక్రవారం రోజు సర్పంచ్ నామినేషన్లు 65,వార్డు మెంబర్ల కు 82 అభ్యర్థుల నామినేషన్లు దాఖలయ్యాయని మంథని ఎంపీడీఓ కంకణాల శ్రీజా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం నాడు కూడా నామినేషన్ల పర్వం కొనసాగుతుందని సర్పంచ్,వార్డు మెంబర్లకు పోటీ చేసే అభ్యర్థులు చివరి రోజు నామినేషన్లు సాయంత్రం ఐదు గంటల లోపు నామినేషన్ లు సమర్పించుకొని అధికారులకు సహకరించాలని ఆమె కోరారు..



## హాట్ అందాలకు రెచ్చిపోతున్న దివ్యభారతి



# ప్రభాస్ 'ది రాజా సాబ్' హిందీ వెర్షన్ సాంగ్‌కి సూపర్బ్ రెస్పాన్స్..

### ఇప్పుడు ట్రెండింగ్‌లో..!..


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న రొమాంటిక్ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ది రాజా సాబ్'పై దేశవ్యాప్తంగా భారీ హైప్ నెలకొంది.సంక్రాంతి 2026 బరిలో జనవరి 9వ తేదీన విడుదల కానున్న ఈ సినిమాపై ప్రేక్షకులు, ఫ్యాన్స్, ట్రేడ్ వర్గాలలో అంచనాలు భారీగా ఉన్నాయి. 'రెబల్ సాబ్' పాటతో దేశం మొత్తం షేక్ అయింది. సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ ప్రారంభమయ్యాక విడుదలైన మొదటి సాంగ్ 'రెబల్ సాబ్' సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. ప్రత్యేకంగా హిందీ వెర్షన్ భారీ స్థాయిలో వైరల్ అవుతోంది.యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, స్పాటిఫై లాంటివి మొత్తం ఈ పాటతో నిండిపోయాయి. ప్రభాస్ ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, తమన్ ఇచ్చిన మాస్ బీట్‌లు, స్టెప్పులు ఇవన్నీ కలిసి ఈ సాంగ్‌ను దేశవ్యాప్తంగా సూపర్ హిట్ చేశాయి. ఈ పాటకు ఇప్పటికే డజన్ల కొద్దీ కవర్ వెర్షన్లు, డాన్స్ వీడియోలు వస్తుండటంతో సాంగ్ మరింత ట్రెండ్ అవుతుంది. 'ది రాజా సాబ్'లో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ముగ్గురు హీరోయిన్లు ఉండటం వల్ల రొమాన్స్, ఎంటర్టైన్‌మెంట్ డోస్ కూడా ఎక్కువగానే ఉంటుందని చెబుతున్నారు. సినిమాకు సంబంధించిన బిజినెస్ వివరాలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి.తాజా సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్ -తెలంగాణ ప్రాంతాల్లో మాత్రమే?130 కోట్లకు పైగా ప్రీ -రిలీజ్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. ఒక హారర్ ఫాంటసీ కామెడీ జానర్ సినిమా కోసం ఇంత భారీ రేంజ్ రావడం చాలా అరుదు.దీనితో ప్రభాస్ మార్కెట్ ఎలాంటి స్థాయిలో ఉందో మరోసారి నిరూపితమయ్యింది. దర్శకుడు మారుతి ప్రత్యేకమైన కామెడీ టైమింగ్‌తో ఎంతగానో అలరిస్తాడు అన్న విషయం తెలిసిందే. అతని స్టైల్, ప్రభాస్ స్టార్ పవర్ కలిసివస్తే సినిమా అల్టిమేట్ ఎంటర్‌టైనర్‌గా నిలిచే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి భారీ ప్రొడక్షన్ విలువలు కూడా మరో పెద్ద హైలైట్. సంక్రాంతి 2026లో ఈ సినిమా సంచలనాలు సృష్టిస్తుంది.

# తలైవా సినిమాలో పవర్‌ఫుల్ రోల్?




కంటెంట్ నచ్చితే తప్ప క్యారెక్టర్‌కి ఓకే చెప్పని సాయిపల్లవి ఇప్పుడు ఓ ప్రస్టేజియస్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. అది కూడా సామాన్యమైన సినిమా కాదు. సూపర్‌స్టార్ రజనీకాంత్ 173వ సినిమా. 'పార్కింగ్' సినిమాతో విమర్శకుల ప్రశంసలందుకున్న రామ్‌కుమార్ బాలకృష్ణన్ ఈ చిత్రానికి దర్శకుడు. ఇటీవలే ఆయన సాయిపల్లవిని కలిసి కథ వినిపించారట. కథ విన్న వెంటనే ఆమె ఓకే అనేశారాట. దీన్ని బట్టి అది ఎంత గొప్ప కంటెంట్ అయ్యుంటుందో అర్థం చేసుకోవచ్చు.ఇన్నాళ్లూ తన జనరేషన్ హీరోలతోనే నటించిన సాయిపల్లవి.. తొలిసారి రజనీకాంత్ వంటి సీనియర్ హీరోతో నటిస్తుండటం ప్రస్తుతం కోలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఇందులో సాయిపల్లవి పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందట. ఆమెతోపాటు వర్సటైల్ డైరెక్టర్ కదిర్ కూడా ఇందులో కీలక పాత్ర పోషించనున్నారట. ప్రీప్రొడక్షన్ పనులు ఇప్పటికే మొదలయ్యాయి. తలైవా ఇమేజ్‌కి తగ్గట్టుగా ఉండే ఈ మాస్ ఎంటర్‌టైనర్‌కి అనిరుధ్ స్వరాలందిస్తున్నారు.

# కూతురి పేరు ప్రకటించిన కియారా-సిద్ధార్థ్ మల్హోత్రా.. పేరు ఏంటంటే.!



బాలీవుడ్ స్టార్ కపుల్ కియారా అద్వానీ, సిద్ధార్థ్ మల్హోత్రా తల్లిదండ్రులుగా మారిన తర్వాత తొలిసారిగా తమ కూతురి ఫొటోను పంచుకున్నారు. అంతేకాకుండా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తమ ముద్దుల కూతురి పేరును కూడా ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ జంట తమ కుమార్తెకు సారాయహ్ మల్హోత్రా అని నామకరణం చేసినట్లు ప్రకటించారు. కియారా మరియు సిద్ధార్థ్ ఇద్దరూ తమ తమ సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో ఈ విషయాన్ని తెలియజేస్తూ.. కూతురి కాళ్లని పట్టుకుని ఉన్న ఒక మధురమైన ఫొటోను షేర్ చేశారు. "మా ప్రార్థనల నుంచి మా చేతుల్లోకి మా దివ్య ఆశీర్వాదం, మా యువరాణి సారాయహ్ మల్హోత్రా" అంటూ ఈ పోస్ట్ కింద క్యాప్షన్ ఇచ్చారు. ఈ ఫొటో పోస్ట్ చేసిన కొద్దిసేపటికే బాలీవుడ్ ప్రముఖులు, అభిమానులు ఈ క్యూట్ బేబీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

# బాక్సాఫీస్ వద్ద గుజరాతీ సినిమా ప్రభంజనం!



చాలా తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కి బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లు సాధించిన సినిమాలు చాలా అరుదుగా ఉంటాయి. అయితే అలాంటి అద్భుతాన్ని సృష్టించింది గుజరాతీ చిత్రం 'లాలో-కృష్ణ సదా సహాయతే' . ఈ సినిమా ప్రస్తుతం గుజరాత్ సినీ పరిశ్రమలో సంచలనం సృష్టిస్తోంది. కేవలం రూ.50 లక్షల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవలే విడుదలై అనుహ్య విజయాన్ని సాధించడమే కాకుండా ఈ చిత్రం ఇప్పటివరకు రూ.100 కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టింది. దీంతో గుజరాతీ సినిమాల బాక్సాఫీస్ చరిత్రలోనే ఒక అరుదైన రికార్డుగా నిలిచింది. సినిమా కంటెంట్, కథనానికి ప్రేక్షకులు ఫిదా కావడంతో ఈ స్థాయిలో వసూళ్లు దక్కాయి. ఈ సినిమాకు అంకిట్ సఖియా దర్శకత్వం వహించగా.. జాతీయ అవార్డు గ్రహీత మానసి పరేఖ్ నిర్మాతగా వ్యవహరించాడు. కారన్ జోషి ప్రధాన పాత్రలో నటించగా.. రీవా రాచ్ కథానాయికగా నటించింది. శ్రుహద్ గోస్వామి కీలక పాత్రల్లో నటించాడు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఈ చిత్ర కథానాయకుడు (కారన్ జోషి) ఒక ఆటో డ్రైవర్. అతను ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ ఉంటాడు. అంతేకాక గతంలో జరిగిన కొన్ని విషయాలు అతడిని వెంటాడుతుంటాయి, ఆ బాధ నుంచి అతను ఎప్పుడూ బయటపడలేకపోతుంటాడు. ఈ క్రమంలోనే అనుకోకుండా ఒక రోజు ఆ ఆటో డ్రైవర్ ఒక ఫామ్‌హౌస్‌లో చిక్కుకుపోతాడు. బయటికి రావడానికి అతను అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ సాధ్యం కాదు. సరిగ్గా ఆ సమయంలోనే అతడికి మానవ రూపంలో ఉన్న శ్రీకృష్ణుడు దర్శనం ఇస్తారు. ఆ తర్వాత వీరిద్దరి మధ్య స్నేహం మొదలవుతుంది. శ్రీకృష్ణుడు తన అద్భుతమైన లీలలు, మాటల ద్వారా ఆ ఆటో డ్రైవర్‌ను ముక్తి మార్గం వైపు నడిచేలా చేస్తాడు. శ్రీకృష్ణుడి అండదండలతో ఆ డ్రైవర్ తన గతం తాలూకూ బాధలు, తన మనసులోని అలజడిని అధిగమిస్తాడు. కొత్త ఆశలు, ధైర్యంతో జీవితంలో ముందుకు సాగడం ప్రారంభిస్తాడు. ఒక ఆటో డ్రైవర్ జీవితంలో దైవ శక్తి జోక్యం, భక్తి, స్నేహంతో అతను ఎలా మార్పు చెందాడు అనేదే ఈ 'లాలో-కృష్ణ సదా సహాయతే' చిత్ర కథాంశం. ఈ భావోద్వేగపూరితమైన కథే సినిమా విజయానికి ప్రధాన కారణంగా నిలిచింది.